Regd. NH. No. L. 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం
ఏడు(ప్రతి 50 పైసలు

శుక్రవారం 13-6-1980

Grams : XEROX

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 849

Rtn. డి. సి. హరిబాబు

రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు

దస్తావేజులు, మార్కుల జాబితాలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో దయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 24

అనుభవజ్ఞులైన
ఆంగ్లో ఇండియన్, కేరళ టీచర్లచే
మీ పిల్లలకు
అత్యుత్తమ శిక్షణ
9-6-80 నుండి క్లాసులు
ప్రారంభమైనవి.
L K G నుండి V వరకు
కొద్దిసీట్లు మాత్రమే కలవు.

విద్యానికేతన్
ఇంగ్లీషు మీడియం స్కూలు
ఎ. కె. నగర్ - నెల్లూరు-4

# కౌన్సిల్ అభ్యర్థిత్వాలలో ముఖ్యమంత్రిమాటే నెగ్గింది!

కౌన్సిల్ అభ్యర్థిత్వాలకు సంబంధించి రాజకీయజ్ఞుల ఊహాగానాలు, సందేహాలు, అసమ్మతివాదుల ప్రయత్నాలు ప్రచారాలు అన్నీ పటాపంచలై పోయాయి. ఈ విషయంలో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి విజయుడయ్యారు; అసమ్మతి వాదులు, ఆయన వ్యతిరేకులే ఓడిపోయారు.

మంత్రులు నలుగురు - రోశయ్య, సరోజినీ పుల్లారెడ్డి, శ్రీరాములనాయుడు, రామదేవ్ గార్ల అభ్యర్థిత్వాలను ముఖ్యమంత్రి అధిష్టానవర్గంచేత ఆమోదింపచేసుకోగలిగారు. అంతేకాదు, కౌన్సిల్ చేర్మెన్ శ్రీ మహబూబ్ షానకూడా నామినేషన్ ద్వారా తెచ్చుకోగలిగారు. మంత్రులలో ముఖ్యంగా శ్రీ రోశయ్య, కౌన్సిల్ చేర్మెన్ శ్రీ షా అభ్యర్థిత్వాలను అధిష్టానవర్గం ఆమోదించక పోవచ్చుననే వదంతులు, సందేహాలు దట్టంగా

## అసమ్మతీయులది ఉత్త ఆర్భాటమే- పత్రికాప్రచారమే!

వ్యాపించాయి. పార్టీ ఫిరాయింపుదారులకు టిక్కెట్లు ఇవ్వకూడదనే సూత్రం మీద ఈ ఇద్దరి అభ్యర్థిత్వాలను అసమ్మతివాదులు వ్యతిరేకించారు; అగ్రనాయకుల మీద వొత్తిడి తెచ్చారు. అట్లనే, రోశయ్య అంటే గిట్టని కొందరు చెన్నారెడ్డిగారి మంత్రివర్గ సహచరులు లోలోపల ఆయన అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు కూడా వదంతులు వ్యాపించాయి. ఈ సమస్య మీద చెన్నారెడ్డి నాయకత్వాన్ని వెల్లడిపరచాలని, బలహీనపర్చాలనే దురుద్దేశ్యంకూడా వున్నదన్నారు. నాయకుడుగా చెన్నారెడ్డి కొనసాగింపుకు అభ్యర్థుల నిర్ణయం ఒక సంకేతంగా వుండగలదనికూడా ప్రచారానికొచ్చింది. అయితే ఇవన్నీ ఆధారంలేని వదంతులని రుజువైంది, ముఖ్యమంత్రి ప్రతిష్ఠ మునివడివున్న వారందరికీ అభ్యర్థిత్వాలు లభించాయి. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి బలపడ్డాడు: పరువు కాపాడుకున్నారు. తర్వాత సంగతి తర్వాత!

తొమ్మిదిమంది అభ్యర్థుల జాబితా ఒక్కసారి రాకపోవడం, ముందు ఏడు పేర్లే ప్రకటించడం, నెలకొట్ట అయిన వారిలో రోశయ్యపేరు లేకపో

## నెల్లూరుకు మరొక కౌన్సిల్ సభ్యత్వం సంపాదించాడు జనార్ధనరెడ్డి

వడం, రోశయ్యను చీరాలనుంచి అసెంబ్లీకి ఎన్నిక కావలసిందిగా అధిష్టానవర్గం ఆదేశించిందనే వార్త రావడం,... ఇవన్నీ అనుమానాలకు దారితీశాయి. ముఖ్యమంత్రిని అధిష్టానవర్గం దెబ్బకొట్టిందనే అభిప్రాయాన్ని కల్గించాయి. ఎట్లయితేనేమి చివరకు ముఖ్యమంత్రి పట్టుదలగా సాధించుకున్నట్లే వున్నారు.

28 తేదీజరగబోయేఎన్నికలో ఇం.కాం. అభ్యర్థులుగా పోటీ చేయబోయే తొమ్మిది మంది వీరు.

కె. రోశయ్య, శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, బి. శ్రీరాములనాయుడు, రామదేవ్, తరిమెల రామచంద్రారెడ్డి, కె. వి. ఎస్. బాలసుబ్బారావు, మట్టి తులసీదాస్, వి. జగన్నాథరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వి. హనుమంతరావు.

—కొరవ 12 వ పేజీలో

తే 15-6-80 ది ఆదివారము
ఉదయం 9 గం॥ నుండి నెల్లూరు టౌనుహాలులో

"ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్"
మహాసభ జరుగును

అధ్యక్షులు:- శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి
ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి

ప్రారంభకులు:- శ్రీ సి. హెచ్. దేవీలాల్ యం. పి.,
హర్యానా మాజీముఖ్యమంత్రి

—ఉపన్యాసకులు—

శ్రీ సి. నారాయణస్వామినాయుడు, తమిళనాడు వ్యవసాయదారుల సంఘాధ్యక్షులు
శ్రీ గౌతు లచ్చన్న ఎమ్.ఎల్.ఎ., (ఆంధ్రప్రదేశ్ 'లోకదళ్' అధ్యక్షులు)
శ్రీ భానుప్రతాప్‌సింగ్ (కేంద్రమాజీవ్యవసాయశాఖామంత్రి), శ్రీ యస్ హెచ్ నరేంద్రసింగ్ యం.పి; శ్రీ స్వామిఇంద్రవేష్ యం.పి; (అఖిలభారతకిసాన్ నాయకులు) శ్రీ పి. జనార్ధనరెడ్డి యం.ఎల్.ఎ; శ్రీ యం. సుబ్రహ్మణ్యం రెడ్డి బి.ఎ. బి.యల్; శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు యం.ఎల్.ఎ; శ్రీ కోట జనార్ధనరావు; శ్రీ సుంకర సత్యనారాయణ మున్నగువారు.

పెరుగుతున్న ధరలు; తరుగుతున్న జీవితాలు; బండబారిన బ్రతుకులబారినుండి బయటపడాలంటే రైతాంగం సంఘటితం కావాలి. తమ హక్కులసాధనకు నడుంబిగించి పోరాడాలి. అందునిమిత్తమే "ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్" మహాసభ జరుగుచున్నది. రైతులు వేలాదిగా పాల్గొని సభను జయప్రదముచేయ ప్రార్థన

ఆహ్వానసంఘం

కో-ఆపరేటివ్ బ్యాంకి ఆవరణములో
సాయంత్రం 6-30 గం॥కు బహిరంగసభ జరుగును

గమనిక :- ప్రతినిధి రుసుం రూ 5-00 లు ప్రతినిధులకు మాత్రమే భోజన వసతి, బసచేయుటకు ఏర్పాట్లు కలవు.

# సమితి అధ్యక్షతనుండి కేంద్రమంత్రిత్వానికి ఎదిగిన పులి వెంకటరెడ్డి

శ్రీ పులి వెంకటరెడ్డి కేంద్రంలో డిప్యూటీ మంత్రి అయ్యారు. ఆయన మంత్రి అవుతాడని రెవిన్యూ మంత్రి శ్రీ జనార్ధనరెడ్డి రెండు మూడు నెలల క్రితమే చెప్పారు; అందువల్ల మాకు అది కొత్త కాదు. కాని ఆశాభంగం కల్గిస్తున్నది ఆయన మంత్రిత్వహోదా. ఆయన స్టేట్ మంత్రి అవుతాడని ఆశించాము; అదే ఆశాభంగం.

కేంద్ర మంత్రివర్గంలో ఈసారి ఆంధ్రకు సముచితమైన ప్రాతినిధ్యమే లభించింది; ఇందిరా గాంధీకి విశ్వాసపాత్రంగా వున్నందుకు ఫలితం కలిగింది. ఇద్దరు క్యాబినెట్ మంత్రులు, ముగ్గురు స్టేట్



మంత్రులు, ఒక డిప్యూటీ మంత్రి - మొత్తం ఆరు స్థానాలు వచ్చాయి. అందువల్ల ఆ

—కొరవ 7వ పేజీలో

Dr. Sarvepalli Radhakrishnan

COLLEGE OF COMMERCE

KARANALA STREET, (Opp.) TOWN HALL

NELLORE-1

Coaching by :

CHARTERED ACCOUNTANTS, POSTGRADUATES and LAWYERS with LIBRARY Facility.

M. Com., & M. B. A. ENTRANCE

CLASSES : 26th June '80

Classes from 4th week of July 80' for :

A. C. S., I. C. W. A. I., C. A., CAIIB., M. Com., B. Com., Departmental Tests. Etc.,

Director of Studies
P. KRISHNAMURTHY,
M. Com., I. C. W. A. I. (Inter)

# పోస్టర్లపై బూతు బొమ్మలకు సెన్సార్ కత్తెర పడాల్సిందే!

ప్రపంచ సినిమా ప్రేక్షకులను వెర్రెత్తించిన మహాచిత్రం "టెన్ కమాండ్‌మెంట్స్" సృష్టించిన ఒక పెద్ద మనిషి ఇలా వ్యాఖ్యానించాడట- "పది ఆజ్ఞలు ఇచ్చిన దేవుడు పదకొండో ఆజ్ఞ కూడా వదులేసి వుండవలసింది, ఇలాంటి బూతు చలనచిత్రాలు నిర్మించకూడదని".

ఇది జోక్ లాగ కనిపించినా పరమ సత్యం. ఆ వ్యాఖ్యకి యీనాడు మనం చూస్తున్న సినిమాలు, వాటి తాలూకు పబ్లిసిటీ హోర్డింగులూ చూసిస్తే, భగవంతుడు పదకొండో ఆజ్ఞకూడా ఇచ్చివుంటే బాగుం డేదని, తప్పకుండా అంటామనిపిస్తుంది నాకు. "వేలకు వేలు ఖర్చుపెట్టి, ఒంటిమీద గుడ్డలేని యువతీయువకుల రెండు నిలువుల ఎత్తు హోర్డింగులు పెట్టిన నిర్మాతలు, దర్శకులు, (చిత్రకారులు) సినిమాలు దర్శాలు మూడు ఆటలైనా ఆడకుండానే తిరిగివచ్చుగాక"!

మీరెప్పుడైనా హైదరాబాదు అబిడ్ సెంటర్, బషీర్‌బాగ్ జంక్షన్, లిబర్టీ సెంటర్, సికిందరాబాదు స్టేషన్ సెంటరు దూకారా? విజయవాడలో బస్టాండునుంచి, కాళేశ్వరరావు మార్కెట్‌కి వెళ్ళేరోడ్డు మీద ఎప్పుడైనా ప్రయాణం చేశారా? హోర్డింగులే హోర్డింగులు! గోడలు కనిపించవు: మేడలూ కనిపించవు: దాటి వస్తిమాలంలో నిలిచివుంటాయి. రంగుల సినిమా హోర్డింగులు, రజనీ కాంత్, ఎన్. టి ఆర్. ఎ. యన్నార్. కృష్ణ, శోభనబాబు, శ్రీదేవి, జయమాలిని, శోభ, ప్రభ, రమాప్రభ, విజో(?) కన్నా, అమితాబ్‌బచన్, శత్రుఘ్నసిన్హా, రేఖ, రాఖీ, జయప్రద, కమ్మూమమకొని ఒక తారపేరు తెలుసుకొని కన్ను తెరవండి, సరదు నీరాజ హంగుహొంగులు

పా డు షా

పరిరక్షించే హోర్డింగు ప్రత్యేకం!

హైదరాబాదు అబిడ్ సెంటర్లో, టాంక్ బండ మీదా ఈ హోర్డింగులు చూస్తూ ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు టూ వీలర్స్ నడిపేవాళ్ళు చేసిన యాక్సిడెంట్లు యెన్నో! ఈ హోర్డింగువల్లనే చెప్తుకుంది మద్రాసు మౌంట్‌రోడ్ మీద ట్రాఫిక్ కుండేక్టని మింగిన కొండచిలువలా సాగుతూ వుండటానికి కారణాలు విపరీతమైన రద్దీ, అనేక చౌరస్తాంలో ట్రాఫిక్ సిగ్నల్స్ వుండటం అని పోలీసులు చెప్తున్నా, ఇక్కడి కార్లు, ఆటోలు, స్కూటర్లు నడిపేవారు, రోడ్డుకి రెండువైపులా ఆకాశాన్నంటుతూ నిలిచివుండే సినిమా హోర్డింగులేనని అస్మదాదుల వ్యక్తిగతాభిప్రాయం.

అప్పటికీ, హోర్డింగులు యాక్సిడెంట్స్‌కి కారణమవుతున్నాయి. అదేనా మీ బాధ? యాక్సిడెంట్స్‌కి మాత్రమే పరిమితమై వుంటే యింత బాధెందుకు, (కాగా సినవాళ్ళ ఆనాల తగ్గింపు కార్యక్రమానికి జనాభా శక్తి తోడ్పడినట్టు కూడా వుంటుంది.) అదికాదు ప్రధాన సమస్య.

అసలు మన సినిమాలకు అంతంత పెద్ద హోర్డింగులు అవసరమా? (అంత ఖర్చు భరించే నిర్మాతలకు వుందా అని అడిగితే కొంతమంది నిర్మాతలు నొచ్చుకో వచ్చుకూడా.) అవసరమేననుకుంటే, ఆ హోర్డింగులమీద ఆయా సినిమాలలో చిన్న దృశ్యాంలో అత్యంత అసభ్యకర

—కొరవ 11వ పేజీలో

## మండుటెండ

—శ్రీ ముదివర్తి కొండమాచార్యులు

కటకట ప్రొద్దె పొడువక
చిటుపెగ లారంభమైన చెప్పగవలెనే
పటి సరిమింటి ప్రతాపము?
హరహర! ప్రాణంబులెల్ల హరిహరి యనియెన్

మంగలమున ఆముదముల
భంగిన్ వేగితిమి; సింహపత్తన జనముల్
వెంగల్వరాయ లనుచును
అంగిట విషముంచుకొంటివా? వేసంగీ!

జలకొష్ఠ సమృద్ధము క్రాం
జలువలకున్ నిలయమనెడు శాశ్వతకీర్తిన్
తొలగించి సింహపురిపై
తొలిగెలుపుం గొనగ నెంచితో గ్రీష్మంబా!

మూలస్థాన మహేశుడు
జాలు దులిపి నిలువవలయు జోటజోట చినుకుల్
రాలగ నీవా సురపతి
కీలాద్రికి జేరవలయు; కేకటమేలా?

ఇది తిక్కయజ్వగ్రామం
బిది పెన్నాతీరదేశ మిది తల్పగిరి
ద్వల్లభుడు రంగనాయకు
నిల్లని మఱచితివె మండుటెండా! రండా!

## ప్రశ్నోత్తరావళి

క్రె. శైలజ — నెల్లూరు

ప: రాజబాబు ఈ మధ్య సినిమాలలో అంతగా రావడంలేదు, కారణం?

జ: కమెడియన్లు చేయవలసినపనులుకూడా మన కథానాయకులే చేస్తున్నారు. భారతీయ సినిమా కథలో హాస్యపాత్రల ప్రాధాన్యం తగ్గిపోతూంది క్రమంగా. ఉత్తరాన అసాధీ, దక్షిణాన నాగేష్, రాజబాబు ఒకేస్థితిలోవున్నారు: దూర్దాం మళ్ళీ ఒక హాస్యతెరటం లేచి రాజబాబుకి ఊపిరి పోస్తుందేమో!

రవీంద్రవేమిరెడ్డి — కొత్తపాలెం

ప్ర: రచయిత మహారథిగారి అడ్రసు తెలియజేస్తారా?

జ: త్రిపురనేని మహారథి, 37, ఫోర్త్ మెయిన్‌రోడ్, సి. ఐ. టి నగర్, మద్రాసు 600 035

> **ప్రశ్నోత్తరావళి**
>
> పాఠకులు తమ ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.
>
> పాడుషా
>
> 17, LAXMI COLONY
> T. NAGAR
> MADRAS 600 017

ప్ర: సీతారామ రాజు నాటకం ఎవరైనా రాశారా? ఎక్కడ దొరుకుతుంది?

జ: చాలామంది రాశారు. ఏ పుస్తకాల షాపులోనైనా దొరకుతుంది.

* *

ప్ర: గాయకుడు రామకృష్ణ ఇప్పుడు పాడకపోవడానికి కారణం?

జ: పాడుతూనే వున్నాడే అడపాదడపా. ఇదివాలను ప్రఖ్యాత్యం గాలి. అ

—కొరవ 11వ పేజీలో



